జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు
ఎడిటర్ : 90520 45435

శనివారం 24-01-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :238 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : కాసే అమృత


# గుజరాత్ సీన్..

## కేరళలో రిపీట్: ప్రధాని మోదీ

**చారిత్రక విజయం:** ఇటీవల తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం (101 సీట్లలో 50 సీట్లు) కేరళ రాజకీయాల్లో పెను మార్పుకు సంకేతమని మోదీ పేర్కొన్నారు.

**గుజరాత్ నమూనా:** 1987లో గుజరాత్‌లోని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విజయంతోనే అక్కడ బీజేపీ ప్రస్థానం మొదలైందని.. ఇప్పుడు కేరళలో కూడా అదే పునరావృతం కాబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

**మూడో ప్రత్యామ్నాయం:** ఇన్నాళ్లూ రాష్ట్రాన్ని పాలించిన ఎల్‌డీఎఫ్ , యూడీఎఫ్ కూటములు ఒకే నాణేనికి రెండు పార్శ్వాలని, ప్రజలకు ఇప్పుడు బీజేపీ రూపంలో బలమైన 'మూడో మార్గం' కనిపిస్తోందని అన్నారు.



కేరళలో మార్పు అనివార్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో భాజపా విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందని.. ఇదే సీన్ కేరళలో కూడా రిపీట్ అవుతుందన్నారు. ఇటీవల నగరంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామన్నారు. 'రాబోయే ఎన్నికలు రాష్ట్ర పరిస్థితులను మార్చేస్తాయి. ఇప్పటివరకు మీరు రెండువైపులా (ఎల్‌డీఎఫ్– యూడీఎఫ్‌లను ఉద్దేశిస్తూ) మాత్రమే చూశారు. అవి రాష్ట్రాన్ని నాశనం చేశాయి. మూడోవైపు ఉంది. అది అభివృద్ధి, సుపరిపాలనను అందిస్తుంది. అదే భాజపా. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లకి వేర్వేరు జెండాలు ఉన్నప్పటికీ.. వాటి అజెండా ఒక్కటే.

2లో

### తన చిత్రపటంతో కనిపించిన చిన్నారి.. మోదీ స్పందన వైరల్



2లో

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ..

## మేడారం జాతరకు నిధులు విడుదల

హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ, గిరిజన మంత్రిత్వశాఖలు రూ. 3.70కోట్లు విడుదల చేశాయి. మేడారం చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం గిరిజన సర్క్యూట్ పేరిట గతంలో రూ. 80 కోట్లతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించింది. యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ. 140 కోట్లు ఖర్చు చేస్తోంది. అమ్మవార్లకు బంగారం సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతర జరిగే నాలుగు రోజుల పాటు దక్షిణ మధ్య రైల్వే 30 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది.



### కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ..



2లో

### సింగరేణిలో సోలార్ పవర్ కుంభకోణం: మాజీ మంత్రి హరీశ్




2లో

# ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ 'రావు' లేరు: కేటీఆర్



**నేను తప్ప ఏ 'రావూ' లేరు: కేటీఆర్**
**అవన్నీ కాంగ్రెస్ కాలక్షేప కథచిత్రాలు: కేటీఆర్**
**సిట్ విచారణకు కేటీఆర్ హాజరు.. 'లీకుల'పై ఫైర్**
**అడ్డగోలు లీకులు.. వ్యక్తిత్వ హననం: కేటీఆర్**
**ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావట్లేదా?: సిట్‌ను నిలదీసిన కేటీఆర్**

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాలక్షేప కథచిత్రాలు నడుపుతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను. ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను ప్రశ్నించాను. ఈ ప్రభుత్వం లీకు వీరుల ప్రభుత్వం. కేవలం లీకుల మీద నడిచే ప్రభుత్వం.

# బేర్ రిటర్న్స్

## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు..



2లో

### 6 లక్షల కోట్లు ఆవిరి

### స్వయంకృషితోనే ఎదగాలి.. గౌరవం పొందాలి: మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్




విశాఖ: ప్రతిఒక్కరూ స్వయంకృషితో ఎదిగి అందరి మన్ననలు అందుకోవాలని మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ పేర్కొన్నారు. విశాఖ జిల్లా కాపులుప్పాడలోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్‌లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినులు గీసిన అద్భుతమైన చిత్రాలతో కూడిన ఎగ్జిబిషన్‌ను శైలజా కిరణ్ ప్రారంభించారు. సర్దార్ పటేల్ జీవిత చరిత్రలోని ముఖ్య ఘట్టాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తనను ఉద్దేశించి పాడిన పాటకు శైలజా కిరణ్ ఉద్వేగానికి లోనయ్యారు.

# భారీ వర్షంలోనే..

## సైనికుల రిపబ్లిక్ డే రిహార్సల్స్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా దిల్లీలో పరేడ్ కోసం త్రివిధ దళాలు సిద్ధమవుతున్నాయి. ఇందుకోసం కర్తవ్యపథ్‌లో భారీ సన్నాహకాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఉరుములతోకూడిన వర్షం కురుస్తున్నప్పటికీ సైన్యం మాత్రం కవాతును కొనసాగించింది. తడిసిన యూనిఫాం, బూట్లతోనే సైనిక బృందాలు సాధన చేయడం గమనార్హం.

దిల్లీలో జనవరి 26న జరిగే పరేడ్ కోసం ఆయా విభాగాలు సన్నాహక ప్రదర్శన నిర్వహించాయి. ఈ క్రమంలో వర్షం కారణంగా ఆ మార్గం జారుడుగా మారినప్పటికీ.. సైనిక బృందాలు కవాతును ఫుల్ జోష్‌తో కొనసాగించాయి.



# కల్లుగీత కార్మిక సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**– మంత్రి దామోదర్ రాజనర్సింహ**

సంగారెడ్డిజనవరి 23( సందేశం టైమ్స్ అందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ కే మల్లేశం గౌడ్)



కల్లుగీత కార్మిక సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్?ను ఈరోజు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “కల్లుగీత కార్మిక సంఘం గీతా, సాంస్కృతిక, సామాజిక అంశాలను ప్రతిబింబించే విధంగా రూపొందించిన క్యాలెండర్ గౌడ సోదరులు, కార్మికులకు పూర్తి మార్గదర్శకంగా ఉంది” అని అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లాయువ నాయకులు నరేంద్ర గౌడ్, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, యాదగౌడ్ రవీందర్ గౌడ్, కవి రచయిత ఉమ్మన్నగారి కృష్ణ గౌడ్, కుమార్ గౌడ్, ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సభా వాతావరణంలో కల్లుగీత సంప్రదాయానికి, కార్మిక సంఘ సేవలకు గౌరవం వ్యక్తం చేయడం జరిగింది.

# సంగారెడ్డి కోకాపేటలో 25 జనవరిది ప్రమాణస్వీకారం, డైరీ--క్యాలెండర్ ఆవిష్కరణ మరియు వీరశైవ సర్పంచుల సన్మాన కార్యక్రమం

సంగారెడ్డి, 23 జనవరి ( సందేశం టైమ్స్ నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి అనిల్ కుమార్)



రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీల ప్రమాణస్వీకారం, డైరీ--క్యాలెండర్ ఆవిష్కరణ, అలాగే నూతనంగా ఎన్నికైన వీరశైవ సర్పంచుల సన్మాన కార్యక్రమం ఈసారి కోకాపేటలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి వీరశైవ బంధు మిత్రులు హాజరై, వేడుకను విజయవంతం చేయగలరని రాష్ట్ర వీరశైవ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా ప్రధాన సలహాదారులు పట్లోళ మల్లికార్జున్ పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా క్రమశిక్షణ, సామాజిక ఐక్యత, మరియు ప్రజా సేవా కార్యక్రమాలను పునరుద్దేశించడమే లక్ష్యం.

# పారిశ్రామిక అభివృద్ధి కి భూసేకరణను ప్రక్రియను వేగవంతం చేయాలి

సంగారెడ్డి జనవరి 23 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి కె. సంగమేశ్వర్)



చెల్లించిన పరిహారం వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కి భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, అలాగే భూములు ఇచ్చిన రైతులకు పరిహార అవార్డులు సకాలంలో చెల్లించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో టీజీఐఐసీ ఈడీ వీరారెడ్డి తో కలిసి టీజీఐఐసీ భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి కోసం జిల్లాలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు భూసేకరణ పూర్తైన భూముల రికార్డు మ్యాపులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు చెల్లించిన పరిహారం వివరాలు, ఇంకా చెల్లించాల్సిన పెండింగ్ మొత్తాల వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో సమర్పించాలని సూచించారు. గతంలో కేటాయించిన నిధుల వినియోగంపై కూడా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్స్ ప్రత్యేక అధికారిణి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీవో రాజేష్?తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ నష్టాలతో ముగిసిన సూచీలు..

మొదటి పేజీ తరువాయి

ముంబయి: అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు, నిరుత్సాహకర త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో దేశీయ స్టాక్ సూచీలు మరోసారి భారీ నష్టాలు చవిచూశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలూ ప్రభావం చూపాయి. దీంతో ఉదయం లాభాల్లో కదలాడిన సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 25,050 దిగువ స్థాయికి చేరుకుంది. దీంతో నిన్నటి లాభాల సంబరం ఒక్కరోజుకే పరిమితమైంది. మదుపర్ల సంపద రూ.6 లక్షల కోట్ల మేర ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.452 కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,335.94 (క్రితం ముగింపు 82,307.37) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,471.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 769.67 పాయింట్ల నష్టంతో 81,537.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 241.25 పాయింట్ల నష్టంతో 25,048.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.93 వద్ద మరోసారి ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎటెర్నల్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.79 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4926 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..**

మార్కెట్ పతనానికి అతిపెద్ద కారణం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వరుసగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండడం. వరుసగా 13వ రోజైన గురువారం 2,550 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు. జనవరిలో ఇప్పటివరకు వారు దాదాపు రూ.36,591 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఇది ప్రభావం చూపింది.

లంచం ఆరోపణల కేసులో అదానీ గ్రూప్ ప్రమోటర్లకు సమన్లు పంపేందుకు అమెరికాకు చెందిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ కోర్టు అనుమతి కోరినట్లు వార్తలు వచ్చాయి. దీంతో అదానీ గ్రూప్ షేర్లు (అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ వంటివి) 13 శాతం వరకు నష్టపోయాయి. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో జీవనకాల కనిష్ఠ స్థాయి అయిన 91.99కి పడిపోయింది. కరెన్సీ బలహీనపడటం విదేశీ ఇన్వెస్టర్లను మరింతగా అమ్మకాల వైపు నడిపిస్తోంది.

మరోవైపు అమెరికా-యూరప్ మధ్య వాణిజ్య సుంకాల విషయంలో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతుండటం ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తిస్తోంది. దీనికితోడు సిప్లా, ఇండిగో వంటి దిగ్గజ కంపెనీల త్రైమాసిక ఫలితాలు నిరాశ పరిచాయి. సిప్లా లాభాలు 57% క్షణించడంతో ఆ కంపెనీ షేర్లు 5 శాతం మేర క్షణించాయి. ఇండిగో లాభాల్లో 78 శాతం క్షణత నమోదు కావడంతో కంపెనీ షేరు విలువ 4 శాతం మేర పడిపోయింది.

# స్వయంకృషితోనే ఎదగాలి.. గౌరవం పొందాలి: మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్

మొదటి పేజీ తరువాయి

అనంతరం శైలజా కిరణ్ మాట్లాడుతూ.. దేశాన్ని సమైక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ పాత్ర ఎనలేనిదన్నారు. 565 సంస్థానాలను విలీనం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఉప ప్రధానిగా, హోంమంత్రిగా ఆయన అందించిన సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. ఆయన నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మార్గదర్శి సిబ్బంది ద్వారా లక్ష మొక్కలు నాటామని.. ఇప్పుడు 10 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ జీవితంలో 100 మొక్కలైనా నాటాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారితో ప్రేమగా మెలగాలని సూచించారు.

# భారీ వర్షంలోనే..

## సైనికుల రిపబ్లిక్ డే రిహార్సల్స్

మొదటి పేజీ తరువాయి

గుర్రాలు, ట్యాంకర్లు సహా ఆయా బృందాలు వర్షాన్ని లెక్కచేయకుండా ముందుకు సాగాయి. ఇలా వివిధ ఆర్మీ కంటింజెంట్లు కవాతు చేస్తుండగా.. ఆ ప్రాంతమంతా దేశభక్తి గీతాలతో మారుమోగిపోయింది.

పరేడ్‌లో ఈయూ కంటింజెంట్..!

ఈసారి గణతంత్ర దినోత్సవాలకు ఐరోపా సమాఖ్య (ఈయూ) నేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి సైనిక బృందాలు కవాతులో పాల్గొననున్నాయి. అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లతో విరుచుకుపడుతున్న వేళ.. ఐరోపా నేతల భారత పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ ‘రావు’ లేరు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు.. అది నిజమేనా అని సిట్‌ను అడిగా. మేం అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారు.
అడ్డగోలు లీకులను నమ్మి తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నా. మాకు కూడా కుటుంబాలు ఉన్నాయని మీడియాకు నా విజ్ఞప్తి. ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని సిట్‌ను అడిగాను. మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారని సిట్‌ను ప్రశ్నించా. నా ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారు. ఏవో కొన్ని పేర్లు చెప్పి.. వాళ్లు తెలుసా అని అడిగారు. మమ్మల్ని విచారించడంపై లీకులు వండి మీడియాకు ఇస్తారు. ఈరోజు నన్ను ఎవరితోనూ కలిపి విచారించలేదు. ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ ‘రావు’ లేరు. మరోసారి విచారణకు పిలుస్తామంటే.. వస్తానని చెప్పాను” అని కేటీఆర్ తెలిపారు.

# మంత్రి నారా లోకేశ్ బర్త్‌డే.. శుభాకాంక్షల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ (ఛీుతీు ూశీఎవంష్ట్ర) పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయన బర్త్‌డే విషెస్ తెలిపారు. మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సంధ్యారాణి, వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, డీఎస్‌బీవీ స్వామి, నారాయణ, పయ్యావుల కేశవ్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి తదితరులు లోకేశ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. విద్యా రంగంలో ఆయన విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని కితాబిచ్చారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు, ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

# గుజరాత్ సీన్.. కేరళలో రిపీట్: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

అదే అవినీతి, జవాబుదారీతనం లేకపోవడం. ఇప్పుడు ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం అవసరం, ఆ పని మేం చేస్తాం’ అని మోదీ అన్నారు. కేరళ ప్రజలు భాజపాపై నమ్మకం ఉంచి.. తమతో చేతులు కలపాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శబరిమల ఆలయంలో బంగారు చోరీ గురించి ఆయన ప్రస్తావించారు. దీనిపై విచారణ జరిగేలా చూడటం ‘మోదీ గ్యారెంటీ’ అని పేర్కొన్నారు.

# తన చిత్రపటంతో కనిపించిన చిన్నారి.. మోదీ స్పందన వైరల్

మొదటి పేజీ తరువాయి

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో భాజపా కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. సభలో తన చిత్రపటాన్ని పట్టుకొని నిల్చున్న బాలుడిని ఉద్దేశించి మోదీ స్పందించిన తీరు వైరల్‌గా మారింది. “ఆ చిత్రపటాన్ని పట్టుకొని చాలాసేపటి నుంచి చిన్నారి నిల్చొనే ఉన్నాడు. అంతసేపు నిల్చుంటే అలసిపోతావు. దాని మీద నీ చిరునామా రాసి, ఆ ఫొటో నాకివ్వు. నేను నీకు లేఖ రాస్తాను. ఆ చిత్రం బాలుడి ప్రేమకు నిదర్శనం. దానిని జాగ్రత్తగా తీసుకురండి” అని మోదీ తన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ూ్రూ+)కి సూచించారు. దాంతో సభలో ఉన్నవారంతా హర్షం వ్యక్తం చేశారు.

# MSMEలకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి: సీఎం చంద్రబాబు

“ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి” అని చంద్రబాబు సూచించారు.

# కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ..

మొదటి పేజీ తరువాయి

నెల్లూరు: తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో విచారణను సిట్ ముగించింది. నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. 15 నెలలపాటు 12 రాష్ట్రాల్లో సిట్ విచారణ సాగింది. బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్ కీలక సూత్రధారులుగా గుర్తించారు. ఏపీతోపాటు 12 రాష్ట్రాలకు చెందిన సంస్థలు, వ్యక్తుల హస్తం ఉన్నట్లు సిట్ వెల్లడించింది. ఛార్జిషీట్‌లో 24 మందిని నిందితులుగా సిట్ పేర్కొంది. మరో 12 మంది హస్తం ఉన్నట్లు కోర్టుకు అధికారులు తెలిపారు. తొలుత కల్తీ నెయ్యి కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను నియమించగా.. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. కేసు మూలాలు తొలుత తమిళనాడులో ఉన్నట్లు దర్యాప్తు బృందాలు భావించాయి.
విచారణలో సీబీఐలోని డీఎస్పీలు, సీఐలతోపాటు రాష్ట్రానికి చెందిన 30 మంది అధికారులు పాల్గొన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) నుంచి జేడీ వీరేశ్ ప్రభు, విశాఖపట్నం డీఐజీ మురళీ రాంబా, రాష్ట్రం నుంచి గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి డాక్టర్ సత్యేన్‌కుమార్ పాండా సభ్యులుగా ఉన్నారు. తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావును సీబీఐ డైరెక్టర్.. విచారణాధికారిగా నియమించడంతో దర్యాప్తులో ఆయన కీలకంగా వ్యవహరించారు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రశ్నావళి రూపొందించడం, నిందితులను విచారించారు.

# సింగరేణిలో సోలార్ పవర్ కుంభకోణం: మాజీ మంత్రి హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి




హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు(ఝుతీఱంష్ట్ర ఝుశీ) అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. రెండేళ్లు దాటినా.. ఇంకా లీక్ రాజకీయాలే చేస్తారా? అని విమర్శించారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు ప్రజలు చరమగీతం పాడతారని వ్యాఖ్యానించారు. “సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తికి రూ.5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్ పవర్‌ప్లాంట్‌లోనూ స్కామ్ చేశారు. ఇంకో చోట 1 మె.వా సోలార్ ఉత్పత్తికి రూ.7కోట్లు కట్టబెట్టారు. బొగ్గు కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిన తర్వాతే కిషన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారు. సింగరేణిలో ఎక్స్‌ప్లోజివ్ కుంభకోణం కూడా జరిగింది. టెండర్లు వేసిన వారితో సీఎం

జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348
సందేశ టైమ్స్
నిజం దాగదు – వార్త ఆగదు
24-01-2026

# పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం , స్కిల్ డెవలప్ మెంట్, సృజనాత్మకత అవసరం





**– మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి, 23 జనవరి ( సందేశం టైం సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)**
కొల్లూరు గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్?లో శుక్రవారం ఘనంగా నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన--2026 ముగింపు వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల వైజ్ఞానిక ఆవిష్కరణల స్టాళ్లను పరిశీలించి వాటి ఉపయోగాలు, సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సృజనాత్మకతను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి తెలిపారు, పోటీ ప్రపంచంలో రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్?మెంట్, సృజనాత్మకత తప్పనిసరిగా అవసరం. తెలంగాణ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించడం ద్వారా విద్యా రంగాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్?మెంట్?తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్, మెరుగైన వైద్య సేవలను ప్రతి సామాన్యునికీ ఉచితంగా అందించడం ప్రభుత్వ బాధ్యత అని, 90 శాతం వైద్య చికిత్సలు జిల్లాస్థాయిలోనే అందేలా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ సేవలకు హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నామని మంత్రి వివరించారు. నర్సింగ్ వృత్తి ప్రోత్సాహానికి నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయడం, విద్యార్థులు విదేశాల్లో సేవలందేందుకు జపనీస్, జర్మన్ భాషల్లో శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను కూడా ఉద్ఘాటించారు. విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాషా నైపుణ్యతలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, ×ు స్థాయిని పెంచుతాయని చెప్పారు. అద్భుత ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు నగదు బహుమతులు, షీల్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, ూజుజ=ు డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ సీఈఓ రామకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో లక్ష్య సాధన

**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**– గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం, డైనింగ్ హాల్?కు శంకుస్థాపన**

**సంగారెడ్డి, జనవరి 23( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్ ) సంగారెడ్డి జిల్లా**



ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను ఆమె, టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అలాగే రూ.24 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్?కు శంకుస్థాపన చేయగా, పాఠశాల భవనానికి రూ.14.5 లక్షలతో ప్రత్యేక మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చన్నారు. అనంతరం నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమని, విద్యార్థులు పెద్ద కలలు కనుతూ పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్?సీఓ రాజేశం, పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీరాజ్ డీఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2026 ముగింపు వేడుకలలో పాల్గొన్న

**--మంత్రి దామోదర రాజనర్సింహ**
**--ఏం పి రఘునందన్ రావు**
**--ఏం ఎల్ సి మల్కా కొమురయ్యా, అంజిరెడ్డి**

**సంగారెడ్డి జనవరి 23( సందేశం టైమ్స్ సంగారెడ్డి నియోజవర్గ ఇంచార్జ్ కే సంగమేశ్వర్)**
సంగారెడ్డి జిల్లాలోని కొల్లూరు లోని గాడియం స్కూలు క్యాంపస్ లో నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2026 ముగింపు వేడుకలలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన పలు రకాల ఆవిష్కరణ లను పరిశీలించారు. వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి గా మాట్లాడారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సందర్భంగా మాట్లాడుతూ.... పోటీ ప్రపంచంలో మన పిల్లలు రాణించాలంటే భాషా ప్రావీణ్యం, స్కిల్ డెవలప్మెంట్, సృజనాత్మకతలను పెంపొందించుకోవాలన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రాథమిక విద్య నుండి ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ వరకు విద్య రంగా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ తో కూడిన క్వాలిటీ ఎడ్యుకేషన్ ను, మెరుగైన వైద్యాన్ని ప్రతి సామాన్యునికి రాష్ట్రంలో ఉచితంగా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం బాధ్యత తీసుకుందన్నారు.జిల్లాస్థాయిలో 90 శాతం వైద్య పరమైన చికిత్సలను అందించేందుకు వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. సూపర్ స్పెషాలిటీ సేవల కోసం హైదరాబాదు కు వచ్చేలా ప్రజా వైద్యాన్ని పటిష్టం చేస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నర్సింగ్ వృత్తిని ప్రోత్సహించేందుకు నర్సింగ్ కాలేజీ లను ఏర్పాటు చేశామన్నారు. నర్సింగ్ విద్యార్థులు విదేశాలలో సేవలు అందించేందుకు వారికి విదేశీ విద్యలైనా జపానీస్ , జర్మనీ భాషలపై కోచింగ్



ఇస్తున్నామన్నారు.విద్యార్థులు సృజనాత్మకత, స్కిల్, క్వాలిటీ, భాష నైపుణ్యత లను పెంచుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తయారుచేసిన ఆవిష్కరణల స్టాల్స్ ను పరిశీలించిన తరువాత వారిలో తెలివి తేటలను పరిశీలించడం జరిగిందన్నారు.
ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శన వలన విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో అద్భుత ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు నగదు బహుమతి, షీల్డ్ లు, ప్రశంసా పత్రాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఏం ఎల్ సి లు మల్కా కొమరయ్య, అంజి రెడ్డి, స్కూలు ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, ఎస్ ఇ సి ఆర్ టి డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూలు సీఈఓ రామకృష్ణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు

**జాతీయ ఓటర్ల దినోత్సవం--2026 సందర్భంగా కలెక్టరేట్?లో ఓటర్ల ప్రతిజ్ఞ**
**-- పి ప్రవీణ్య జిల్లా కలెక్టర్**

**సంగారెడ్డి జనవరి 23( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్ )**



జాతీయ ఓటర్ల దినోత్సవం--2026ను పురస్కరించుకొని “చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు -- అప్రమత్తత, పరిశీలన, నిజాయితీగల ఓటరు” అనే నినాదంతో శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని, తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జనవరి 25న సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాల్లో ప్రజలు, యువత, అధికారులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీలంక ప్రతినిధులు సంగారెడ్డి కలెక్టరేట్‌ను సందర్శించారు

**– స్థానిక పరిపాలన, సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందింపు**

**సంగారెడ్డి, జనవరి 23( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్)**
రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, స్థానిక పరిపాలన విధానాలను అధ్యయనం చేసేందుకు శ్రీలంక సిలోన్ వర్కర్ కాంగ్రెస్?కు చెందిన సభ్యులు సంగారెడ్డి కలెక్టరేట్?ను సందర్శించారు. భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (చీ×=ఞూ=) నిర్వహిస్తున్న 10 రోజుల అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరిగింది. నువారా ఎలియా డిప్యూటీ మేయర్ సహా 20 మంది శ్రీలంక ప్రజా ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, ప్రతినిధులు ఫల పరిశోధనా కేంద్రాన్ని సందర్శించి ఆధునిక వ్యవసాయ





పరిశోధనలు, సాగు పద్ధతులు, రైతుల ఆదాయ పెంపుపై అవగాహన పొందారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో సమావేశమై స్థానిక పరిపాలన వ్యవస్థ ప్రజల జీవితాల్లో నేరుగా మార్పు తీసుకువచ్చే శక్తివంతమైన సాధనమని, మహిళా సాధికారత, వ్యవసాయ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అంశాలను సమన్వయంగా అమలు చేసినప్పుడు స్థిరమైన అభివృద్ధి సాధ్యమని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థలో వికేంద్రీకృత ప్రణాళికల అమలు, సామాజిక సేవల సమర్థవంతమైన పంపిణీలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని కలెక్టర్ చెప్పారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు రెండు దేశాల మధ్య అవగాహన పెంపొందించి, మంచి పాలనకు దోహదపడతాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో శ్రీలంక ప్రతినిధుల బృందం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి...

**సంగారెడ్డి/జనవరి 23: సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి. బి. సంగమేశ్వర్)**



సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని తలెల్మ గ్రామంలో నేడు (జనవరి 23) భారత స్వాతంత్ర్య సంగ్రామ వీరుడు, “నేతాజీ” అని పిలువబడే సుభాష్ చంద్రబోస్ గారి జయంతి. ఈ రోజును భారత ప్రభుత్వం “పరాక్రమ్ దివస్” (ధైర్య సాహసాల దినోత్సవం) గా నిర్వహిస్తోంది. ఆయన జయంతి సందర్భంగా సుభాస్ చంద్రబోస్ గారి కి పూలమాల వేసి కొబ్బరి కాయలు కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమం లో. తాలేల్మ గ్రామ సర్పంచ్. గంగాధర్ సునీత. అశోక్ కుమార్ .మాజీ సర్పంచ్.యం.మాణిక్యంగౌడ్ . ఆత్మ కమిటి డైరెక్టర్ కె.ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్.మల్లేశం ఎల్.అభిలాష్ గౌడ్ . ఎన్. యాదయ్య జి.సంగమేశ్ సంగమేశ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెడారం జాతర-2026కు టీజీఎస్ ఆర్టీసీ విస్తృత ఏర్పాట్లు: 4,000 ప్రత్యేక బస్సులు, మహిళలకు ఉచిత ప్రయాణం.

మెడారం జాతర 2026 జనవరి 28 నుంచి 31 వరకు జరగనుండగా, టీజీఎస్?ఆర్టీసీ జనవరి 25 నుంచి ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక బస్సు సర్వీసులు నిర్వహించనుంది; మెడారంలో తాత్కాలిక బస్?స్టేషన్ ఏర్పాటు చేసి వివిధ డిపోల నుంచి బస్సులు నడుపుతుండగా, గతంలో 3,491 బస్సులతో 16.82 లక్షల మంది ప్రయాణించిన నేపథ్యంలో ఈసారి మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం అమలుతో సుమారు 20 లక్షల మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం ఉందని అంచనా; రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్ నగరం నుంచి సమీకరించిన 4,000 బస్సులతో సేవలు అందించగా, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలు మరియు హైదరాబాద్ నుంచి మొత్తం 51 ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లను గుర్తించారు; జిల్లా పరిపాలన కేటాయించిన 50 ఎకరాల్లో తాత్కాలిక బస్?స్టేషన్ ఏర్పాటు చేసి 9 కిలోమీటర్ల పొడవున 50 క్యూ లైన్లలో ఒకేసారి 20,000 మంది ప్రయాణికులను నిలుపుకునే సౌకర్యం కల్పించారు; 1.10 లక్షల చ.అ. తాత్కాలిక షెడ్లు, 25.76 ఎకరాల పార్కింగ్?లో సుమారు 1,000 బస్సులకు స్థలం, 13 గూడ్స్ వాహనాలు, 2 క్రేన్లు, 1 ట్రాక్టర్?తో నిర్వహణ ఏర్పాట్లు, మార్గమధ్యంలో 7 ప్రైవేట్ పెట్రోల్ బంకుల్లో డీజిల్ టాప్-అప్ సదుపాయం కల్పించారు; మొత్తం 10,441 మంది సిబ్బంది (7,000 డ్రైవర్లు, 1,811 కండక్టర్లు, 759 సెక్యూరిటీ, ఇతర సిబ్బంది, 153 అధికారులు) రౌండ్ ది క్లాక్ విధుల్లో



ఉండగా, 12 జీపులు, 8 మోటార్ సైకిళ్లతో పట్రోలింగ్, హనుమకొండ--తాడ్వాయి మధ్య సన్నని వాగులు, కుల్వర్టుల వద్ద గార్డులు, తాడ్వాయి--మెదారం మధ్య మోటార్?సైకిల్ పట్రోలింగ్ ఏర్పాటు చేశారు; మెడారంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి 76 సీసీ కెమెరాలతో ట్రాఫిక్ పర్యవేక్షణ, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరం, అంబులెన్సులు అందుబాటులో ఉంచగా, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల పోలీస్, పరిపాలనతో సమన్వయ సమావేశాలు నిర్వహించారు; ఈ కాలంలో 4,000 బస్సులు జాతరకు మళ్లించడంతో రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్?లో సాధారణ ప్రజలకు ఆర్టీసీ సేవలు కొంత మేర తగ్గే అవకాశం ఉందని సంస్థ వెల్లడించింది.

# న్యాయ అవగాహన కార్యక్రమం



**సంగారెడ్డి జనవరి 23(సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి కె. సంగమేశ్వర్ )జనవరి 23**

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఈ రోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల మరియు బాలికల కళాశాల, కొత్లాపూర్, సంగారెడ్డి జిల్లా నందు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యదర్శి గారు మాట్లాడుతూ బాలికల సాధికారతే సమాజ అభివృద్ధికి మూలాధారం అని తెలిపారు. బాలికలకు విద్యతో పాటు చట్టాలపై అవగాహన కలగడం ద్వారా వారు తమ హక్కులను రక్షించుకోవడమే కాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని పేర్కొన్నారు.

బాలికల రక్షణకు సంబంధించి బాల్యవివాహాల నిరోధక చట్టం, 2006, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పోక్సో), 2012, బాలల న్యాయ చట్టం, 2015, గృహ హింస నుంచి మహిళల రక్షణ చట్టం, 2005, హక్కు నుండి విద్య చట్టం, 2009, పిల్లల కార్మిక వ్యవస్థ నిషేధ చట్టం, అలాగే సమాచార సాంకేతిక చట్టం, 2000 ద్వారా బాలికలకు కల్పిస్తున్న రక్షణ చర్యలను విద్యార్థినులకు వివరించారు.

అలాగే మహిళలు మరియు బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు, లోక్ అదాలత్, న్యాయ సలహా కేంద్రాలు గురించి అవగాహన కల్పించారు. ఎలాంటి అన్యాయం జరిగినా భయపడకుండా జిల్లా న్యాయ సేవల సంస్థను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 181 మహిళా హెల్ప్?లైన్, 1091,15100, 112 వంటి సహాయ నంబర్లను ఉపయోగించుకోవాలని తెలిపారు. బాలికలు తమ సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా అధికారుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

ఈ న్యాయ అవగాహన కార్యక్రమంలో విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు కార్యదర్శి సమాధానాలు ఇచ్చి, చట్టపరమైన సందేహాలను నివృత్తి చేశారు. ఇటువంటి కార్యక్రమాలు బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో పరాక్రమ దివస్ ఉత్సవాలు

**తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన?స?స్ విభాగాలు మరియు ఎన్సిసి విభాగము ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పరాక్రమ దివస్ను నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు.**




**సంగారెడ్డి జనవరి 23(సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి కె.సంగమేశ్వర్)**

భారతదేశపు గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో నేతాజీ సుభాష్ ఒకరిని స్వాతంత్ర సమరంలో అతివాదులలో ఒకరుగా పేరుపడి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి జపాన్ వంటి ఇతర దేశాల సహాయముతో వారితో పోరాడి స్వాతంత్రము రావడానికి కారణమైన వారిలో సుభాష్ చంద్రబోస్ ఒకరని ఆయన జయంతిని పురస్కరించుకుని జనవరి 23 న పరాక్రమ్ దివస్ జరుపుకుంటామని తెలిపినారు . ఈ జాతీయ దినోత్సవం ఆయన ధైర్యం, దృఢ సంకల్పం మరియు దేశానికి చేసిన నిస్వార్థ సేవను తెలుపుతుందని అన్నారు. ఈ రోజు విద్యార్థులు మరియు యువతకు కష్టకాలంలో కూడా ధైర్యం మరియు దేశభక్తిని అనుసరించడానికి సుభాష్ చంద్రబోస్ మార్గదర్శకులని తెలిపినారు. యువత కష్ట కాలంలో సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకుని దేశ సేవ చేయడానికి ముందు ఉండాలని ఇతడి ఆదర్శాలను పాటిస్తూ దేశభక్తితో యువత ముందుకు సాగినప్పుడు భారతదేశపు కీర్తి ప్రతిష్టలు ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండడానికి అవకాశం ఉందని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన?స?స్ అధికారులు డాక్టర్ సదయకుమార్ ,డాక్టర్ వాణి, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపక బృందము, విద్యార్థిని విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గైని ప్రభాకర్ నియామకం

**నారాయణ ఖేడ్ జనవరి 23( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సంగమేశ్వర్ )**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని నారాయణఖేడ్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంస్థ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అఖిల్ పాల్గొని, సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్?గా గైని ప్రభాకర్?ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైండ్ల కృష్ణ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ తదితర సమస్యలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మానవ హక్కులు, మహిళా రక్షణ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా అణగారిన వర్గాలకు న్యాయం చేకూర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ న్యాల్?కల్ మండల అధ్యక్షులు బి. నవీన్ కుమార్?తో పాటు సంస్థకు చెందిన పలువురు సభ్యులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అదిలాబాదులో ఆక్సిటోసిన్ ఇంజక్షన్ స్వాధీనం .

**- ఇదే హెడ్ లైన్స్ మిగతాది వార్త సందేశం టైమ్స్ అనేది యాడ్ చేయండి**

**- ఆదిలాబాద్‌లో ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ల స్వాధీనం**



ఆదిలాబాద్‌లో పశువులపై అక్రమ వినియోగానికి ఉద్దేశించిన 'ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు'గా అనుమానిస్తున్న నిల్వలను తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఆదిలాబాద్ పోలీసులతో కలిసి సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్?లో స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ నిల్వలు పశువుల ఆరోగ్యానికి తీవ్ర హానికరమని, చట్ట విరుద్ధంగా నిల్వ చేసి వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఆక్సిటోసిన్ వినియోగం పశువుల్లో ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిస్తూ, ఇలాంటి అక్రమాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని, ప్రజలు సమాచారం అందించాలని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ కోరింది.

# గొర్రెకల్? ప్రధాన రహదారుల ఇరువైపులా గడ్డి, పిచ్చి మొక్కల తొలగింపు తిరుపతి లింగారెడ్డి ఆధ్వర్యంలో




**వట్‌పల్లి, జనవరి 23 ( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ )సంగారెడ్డి జిల్లా**

వట్?పల్లి మండల పరిధిలోని గొర్రెకల్ గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ముందస్తు చర్యలు చేపట్టారు. గొర్రెకల్ నుంచి నాగులపల్లి, గొర్రెకల్ నుంచి వట్?పల్లి వరకు ఉన్న ప్రధాన రహదారుల ఇరువైపులా ఏపుగా పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తొలగించారు. మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో గడ్డిలో నుంచి పందులు అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడం వల్ల ప్రమాదాలు పెరిగిన విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా, స్పందించిన గొర్రెకల్ గ్రామ సర్పంచ్ తిరుపతి లింగారెడ్డి వెంటనే పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలీస్ శేఖర్ పటేల్, బోయిని సత్యం, తిరుపతి శ్రీనివాస్ రెడ్డి, కాడారి కృష్ణా గౌడ్?లతో గ్రామపంచాయతీ కార్మికులు యాదగిరి మహేష్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు స్వతంత్రంగా జీవించే సామర్థ్యాన్ని పెంపొందించుకుని సమాజంలో గౌరవ ప్రధానమైన స్థానం సంపాదించాలి

**-పి. ప్రవీణ్య జిల్లా కలెక్టర్**

**సంగారెడ్డి, జనవరి 23( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టి సంగమేశ్వర్ )సంగారెడ్డి జిల్లా లో**

జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో--బేటి పడావో కార్యక్రమంలో భాగంగా స్వధార్ హోమ్/శక్తి సదన్?లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, యువతులకు 20 వస్తువులతో కూడిన ఎంపార్మెంట్ కిట్లను జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు, బాలికలు విద్య, ఉద్యోగం, క్రీడలు, వ్యాపారం తదితర అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతూ ముందంజలో నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తమ హక్కులను తెలుసుకొని స్వావలంబన సాధించాలన్నారు. స్వధార్ హోమ్, శక్తి సదన్?లలో ఉన్న మహిళలకు ఈ కిట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. లలిత కుమారి, జిల్లా సమన్వయకర్త పల్లవి, డీసీపీఓ రత్నం, సఖి సిపి కల్పన, శక్తి సదన్ ఇన్‌చార్జి సుజాతతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ-మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.